లక్ష్మీతిరుపతమ్మ-గోపయ్యస్వామి ఉత్సవ విగ్రహాలను తీసుకువస్తున్న భక్తులు

చీదెళ్ల జాతర ప్రారంభం

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 24 : లక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వామి జాతర ఉత్సవాలు మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో దేవతా మూర్తుల ఊరేగింపుతో శనివారం రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అనవాయితిగా గ్రామంలోని కౌంసాలి ఇంటికి దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను తీసుకువచ్చి క్షీరాభిషేకం చేసి పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సిరికొండ లక్ష్మీనరసింహుడి కల్యాణం

మోతె : లక్ష్మీనరసింహస్వామిని ఊరేగిస్తున్న భక్తులు

మోతె, ఫిబ్రవరి 24 : మండలంలోని సిరికొండ గ్రామంలో గుట్టపై వెలిసిన లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని వేద పండితుడు నర్సింహచార్యుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దామిడి గోపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, పాల్గొన్నారు.

ధ్వజారోహణం జరుపుతున్న అర్చకులు

ఫణిగిరిలో వైభవంగా ధ్వజారోహణం

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 24 : పట్టణ పరిధిలోని ఫణిగిరి సీతారామచంద్రస్వామి వారి బ్రహోత్సవాల్లో భాగంగా శనివారం ధ్వజారోహణం వైభవంగా నిర్వహించారు. వేకువజామున అర్చకులు గరుడ పతానికి సాంప్రదాయ రీతిలో పూజలు చేసి దేవాలయంలోని ధ్వజ స్తంభానికి అలంకరించారు. పరివార దేవతలకు బలిహరణం జరిపి నిత్య హోమం, పూర్ణాహుతి చేశారు. కార్యక్రమంలో ఈఓ కొండారెడ్డి పాల్గొన్నారు.

నైపుణ్యం ఉన్న వారిని జాతీయ జట్టుకు ఎంపిక చేయాలి

- జాతీయ కబడ్డీ క్రీడాకారుడు రమేశ్‌నాయుడు

సూర్యాపేట రూరల్, ఫిబ్రవరి 24 : నైపుణ్యం ఉన్న క్రీడాకారులను గుర్తించి జాతీయ జట్టుకు ఎంపిక చేయాలని జాతీయ కబడ్డీ క్రీడాకారుడు రామసాని రమేశ్‌నాయుడు అన్నారు. శనివారం స్థానిక జనగామ క్రాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ కబడ్డీ జట్టు ఎంపికకు సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో క్రీడాకారులను గుర్తించి ఎంపిక చేయాలని పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ కబడ్డీ క్రీడాకారుడు రమేశ్‌నాయుడు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

అర్వపల్లి, ఫిబ్రవరి 24 : రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటన అర్వపల్లిలో జరిగింది. శనివారం ఎస్ఐ మహేంద్రనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. కోడూరు గ్రామానికి చెందిన గంట యల్లమ్మ (42) బంధువుల ఫంక్షన్‌కు తిమ్మాపురం నుంచి శాలిగౌరారం మండలం మాధవరం కలాంకు ఆటోలో వెళ్తున్నది. గోపాల్‌రెడ్డి నగర్ వద్ద సూర్యాపేట నుంచి తిరుమలగిరి వైపునకు వెళ్తున్న ఆటోను ఎదురుగా వచ్చిన కారు ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న యల్లమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. మిగతా ఆరుగురికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

మునగాల, ఫిబ్రవరి 24 : బైక్‌ను లారీ వెనుక నుంచి ఢీకొట్టిన ప్రమాదంలో భార్యాభర్తలు గాయపడ్డారు. ఈ ఘటన మండల కేంద్రంలో సాయిప్రీతి రెస్టారెంట్ సమీపంలో జాతయ రహదారిపై శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండల కేంద్రానికి చెందిన ఆర్ ఎంపీ ఎస్‌కే బాలసైదా, ఆయన భార్య షాహిదాబేగం బైక్‌పై కోదాడ వెళ్తున్నారు. జాతీయరహదారిపై వీరు వెళ్తున్న మార్గంలో వస్తున్న లారీ వెనక నుంచి వేగంగా వస్తూ అదుపుతప్పి బైక్‌ను ఢీకొట్టింది. దాంతో దంపతులకు గాయాలు కాగా చికిత్స కోసం కోదాడ తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు.

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల చైర్మన్ శ్రీదేవి

ఎస్ఆర్ఎం పాఠశాల పదో వార్షికోత్సవం

కోదాడ టౌన్, ఫిబ్రవరి 24 : కోదాడ పట్టణానికి చెందిన ఎస్ఆర్ఎం పాఠశాల పదో వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈ ఏడాది భారత్ నిర్వహించిన జీ20 శిఖరాగ్ర సమావేశాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేశినేని శ్రీదేవి, జాస్తీ సుబ్బారావు, మంత్రిపగడ భరతరావు, విద్యార్థుల తల్లిందండ్రులు పాల్గొన్నారు.

యువతలో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు దోహదం

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ
- ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 24 : యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడా పోటీలు దోహదం చేస్తాయని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత ఎస్పీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెరుమాళ్ల శ్రీనివాస్, కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్, దశరథ, మౌనీశ్, నాగభూషణం పాల్గొన్నారు.

విద్యార్థులు లలిత కళలపై ఆసక్తి పెంచుకోవాలి

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

- విశ్రాంత అధ్యాపకుడు హమీద్‌ఖాన్

సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 24 : విద్యార్థులు విద్యతో పాటు లలిత కళలపై ఆసక్తి పెంచుకోవాలని విశ్రాంత అధ్యాపకుడు హమీద్ ఖాన్ అన్నారు. శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా బాల భవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లలిత కళల ద్వారా సృజనాత్మకత, మానసిక వికాసం, స్టేజీపై మాట్లాడడం వంటి లక్షణాలు పెంపొందుతాయన్నారు. అనంతరం విద్యార్థులకు లలిత కళలపై పోటీలు నిర్వహించి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో బాల భవన్ సూపరింటెండెంట్ రాధాకృష్ణారెడ్డి, దాసరి యల్లయ్య, వీరయ్య, మమత పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నేరేడుచర్ల : స్వపరిపాలనలో జడ్పీ హెచ్ఎస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 24 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్, బేబీమూన్, అక్షర పాఠశాలల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అలరించారు.

తిరుమలగిరి : తొండ గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

తిరుమలగిరి : మండలంలోని తొండ గ్రామ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలనను ఘనంగా జరుపుకున్నారు. హెచ్ఎం మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చంద్రయ్య

నేరేడుచర్ల, ఫిబ్రవరి 24 : ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నేరేడుచర్ల మండల కేంద్రానికి చెందిన యడవెల్లి చందయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం జిల్లా ఇన్‌చార్జి తురికంటి అంజయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆంజనేయులు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో బాలచంద్రు, గోపి పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నియామక పత్రం అందుకుంటున్న చంద్రయ్య

బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ ధనుంజయనాయుడు

పాలకవీడు, ఫిబ్రవరి 24 : జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించి చట్టబద్ధత కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ దూళిపాళ్ల ధనుంజయనాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభాలో 12 శాతం ఉన్న ఎస్సీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించారని, గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ ఉన్నదని అయితే 65 శాతంగా ఉన్న బీసీలకు ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు పేరూరి నాగయ్య, నాయకులు రావుల సత్యం, బొల్లగాని సుబ్బుగౌడ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవరుచుకోవాలి

- మానవ వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సాంబశివరావు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 24 : విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలని మానవ వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సాంబ శివరావు అన్నారు. శనివారం పట్టణ పరిధి కోమరబండ శివారు తేజ విద్యాలయంలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ సంబురాల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సాంబశివరావు

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

తుంగతుర్తి, ఫిబ్రవరి 24 : మండల కేంద్రంలోని పెన్షనర్స్ కార్యాలయంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షుడు పాలవరపు సంతోష్ శనివారం తెలిపారు. సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే శిబిరంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యశ్రీ, హెల్త్ కార్డులను వెంట తీసుకుని రావాలని సూచించారు. ఆయన వెంట వైద్య శిబిరం కో-ఆర్డినేటర్ ఏడుకొండలు ఉన్నారు.

ఆర్థిక సాయం

గరిడేపల్లి, ఫిబ్రవరి 24 : మండలంలోని గడ్డిపల్లి గ్రామానికి చెందిన సలిగంటి వీరయ్య ఇటీవల మృతి చెందాడు. ఆయన కుమారుడు మధుసూధన్‌తో కలిసి పదో తరగతి చదువుకున్న తోటి స్నేహితులు శనివారం రూ.39 వేల ఆర్థికా సాయం అందజేశారు. పవన్, ఉపేందర్, విష్ణుమూర్తి, అరవిందాచారి, సాయికిరణ్, సంతోష్, సైదులు, సురేశ్, నాగరాజు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గరిడేపల్లి, ఫిబ్రవరి 24 : మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామ పరిధిలోని 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో అంతర్గత మరమ్మతుల కారణంగా ఆదివారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏఈ ఆర్.నాగేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని కల్మల్‌చెర్వు, గంగానగర్, గానుగుబండ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు వెల్లడించారు.

పోలీస్ స్టేషన్లకు చేరిన ఇంటర్మీడియట్ పశ్నాపత్రాలు

సూర్యాపేట అర్బన్ : పోలీస్ స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు

తుంగతుర్తి : ఈ నెల 28న జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2024కు సంబంధించి ఫస్టియర్, సెకండియర్ సెట్ ఏ, బి ప్రశ్నాపత్రాలు తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌కు శనివారం చేరుకున్నాయి. పరీక్షల విభాగం రూట్ ఆఫీసర్లు కె.కుమారస్వామి, నరేశ్ ద్వారా ఆయా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్లు కె.ప్రభాకర్‌రెడ్డి, పి.నీలా రాణి వాటిని తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. అనంతరం ఆయా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్లు మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ రెండు సెంటర్లలో జనరల్ ఫస్టియర్ మొత్తం విద్యార్థులు 392, సెకండియర్ 361, ఓకేషనల్ ఫస్టియర్ 74, సెకండియర్ 63 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు జి.శ్రీనివాస్, సీహెచ్.నరేందర్ పాల్గొన్నారు.

సూర్యాపేట అర్బన్ : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ప్రశ్నాపత్రాలు సూర్యాపేట పట్టణ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. సూర్యాపేట పట్టణంలో ఏర్పాటు చేసిన 13 పరీక్షా కేంద్రాలకు సంబంధించిన ప్రశ్న పత్రాలను ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ల సమక్షంలో పోలీస్ స్టేషన్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. ఈ ప్రక్రియను డీఐఈఓ జానపాటి కృష్ణయ్య పర్యవేక్షించారు. కార్యక్రమంలో సీఎస్‌లు పి.యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, అరుణ, శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్లు, కర్నాటి శ్రీధర్, యాదగిరి, కృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఇంటర్ వార్షిక పరీక్షా ప్రశ్నాపత్రాలు స్థానిక పోలీస్ స్టేషన్ చేరాయి. మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ మోడల్ స్కూల్, తిరుమల సహకార జూనియర్ కాలేజీల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మోడల్ స్కూల్‌లో ఫస్టియర్ విద్యార్థులు 256, సెకండియర్ 248 విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. తిరుమల సహకార కాలేజీలో ఫస్టియర్ 194, సెకండియర్ 192 మంది పరీక్షలు రాయనున్నారు.

కోదాడ రూరల్ : ఇంటర్ ప్రశ్నాపత్రాలు కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరాయి. ఈ సందర్భంగా కస్టోడియన్ వాసు, ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కోదాడ పట్టణంలో పరీక్షల నిర్వహణకు 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

నేరేడుచర్ల : ఇంటర్ పరీక్షల పత్రాలు నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల డీసీ మెంబర్ లక్ష్మయ్య ప్రశ్న పత్రాలను పరిశీలించి పోలీసుల ఆధ్వర్యంలో స్టేషన్‌లోని లాకర్‌లో భద్రపరిచారు. కార్యక్రమంలో సీఎస్ మాధవి, డీఓ వీరయ్య, రూట్ ఆఫీసర్ సతీశ్ పాల్గొన్నారు.

చౌటపల్లిలో వేణుగోపాలుడి కల్యాణం

మఠంపల్లి : పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

మఠంపల్లి, ఫిబ్రవరి 24 : మండలంలోని చౌటపల్లి గ్రామంలో గల వేణుగోపాల స్వామి కల్యాణాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. బ్రహోత్సవాల్లో భాగంగా శనివారం తెల్లవారుజామున ఉదయం 8 గంటలకు బిందె తీర్థము, స్వామి వారిని పెండ్లి కుమారుడిని చేయుట, హోమం, బలిహరణ, మహా పూర్ణాహుతి ఉత్సవం, సాయంత్రం 6-30కు ఎదుర్కోలు అనంతరం మండపంలో స్వామి వారి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎంపీ లక్ష్మణ్‌రావు, యజ్ఞాచార్యులు సాయి కుమారాచార్యులు, ఉత్సవ కమిటీ చైర్మన్ సింగారపు సైదులు, కమిటీ సభ్యులు కంచాల వీరారెడ్డి, ఉట్టపల్లి సైదులు, పుట్టపాకుల మల్లీశ్వరి, ఐతగోని శివయ్య, ఆలయ అర్చకులు నరగిరినాధుని రామకృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

పానుగోడులో..

గరిడేపల్లి : మడంలంలోని పానుగోడు గ్రామంలో గల వేణుగోపాల స్వామి దేవాలయంలో రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణోత్సవంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్, అర్చకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మట్టపల్లి రెడ్డి అన్నదాన సత్రం కమిటీ ఎన్నిక

మఠంపల్లి, ఫిబ్రవరి 24 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో గల తెలుగు రాష్ట్రాల రెడ్డి అన్నదాన సత్ర కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. రెడ్డి సత్రం కమిటీ అధ్యక్షుడిగా మఠంపల్లి మండలం పెదవీడుకు చెందిన సాముల వెంకటేశ్వర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీగా చిట్టెం నాగిరెడ్డి, కోశాధికారిగా ఆరె వెంకట్‌రెడ్డిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు అన్నెం శౌరెడ్డి, మన్నెం శేషిరెడ్డి, చౌదారెడ్డి బొబ్బా సీతారాంరెడ్డి, కోటిరెడ్డి, అంజన్‌రెడ్డి, షంబిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, దేవరం అనిత, మహేశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు.



అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న రెడ్డి కులస్తులు

మార్చి 3న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా మహాసభ

నేరేడుచర్ల, ఫిబ్రవరి 24 : మార్చి 3న ఖమ్మంలో జరిగే సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆల్ ఇండియా మహాసభను జయప్రదం చేయాలని సంఘం నియోజకవర్గ కన్వీనర్ వాసపుల్లయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో మహాసభ వాల్ పోస్టర్‌ను సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సందె సత్తయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, కోశాధికారి కరుణాకర్, బైరం నాగమణి, దేవయ్య, రంగయ్య పాల్గొన్నారు.

పుస్తకాలతో సమాజ పరిచయం

- ప్రముఖ కవి శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు

కోదాడ, ఫిబ్రవరి 24 : పుస్తకాలు సమాజాన్ని పరిచయం చేస్తాయని ప్రముఖ కవి శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో ప్రముఖ కవి, రచయిత పెద్దిరెడ్డి గణేశ్ రచించిన కవితా సంపుటి అశ్రుస్వరం పుస్తక పరిచయ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పుస్తక పఠనంతో విజ్ఞానం, వికాసం, పరిపూర్ణత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో కోదాడ రచయితల సంఘం అధ్యక్షుడు పుప్పాల కృష్ణమూర్తి, హనుమంతరావు, శ్రీనివాస్, సీల అవిలేను, వీచెల్, శశి, సంద్రాల మల్లయ్య, నరసింహరాజు, చెన్నకేశవులు, వెంపటి రమణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రముఖ కవి శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు

చిలుకూరులో తిరుపతమ్మ కల్యాణం

బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ ప్రశాంతి

చిలుకూరు, ఫిబ్రవరి 24 : చిలుకూరు గ్రామంలో నిర్మించిన గోపయ్య సమేత లక్ష్మీతిరుపతమ్మ కల్యాణ మహోత్సవాన్ని శనివారం ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కోలాట ప్రదర్శనలు, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతీకోటయ్య, జడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు పాల్గొన్నారు.

టీఎస్ మీసా కోదాడ డివిజన్ అధ్యక్షుడిగా జాకీర్

జాకీర్‌కు నియామక పత్రం అందజేస్తున్న జిల్లా కార్యదర్శి జాఫర్

కోదాడ టౌన్, ఫిబ్రవరి 24 : తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఎంప్లాయీస్ యూనియన్ కోదాడ డివిజన్ అధ్యక్షుడిగా షేక్ జాకీర్ ఎన్నికయ్యారు. శనివారం కోదాడలో జిల్లా కార్యదర్శి జాఫర్ ఆధ్వర్యంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు ఖాజామియా, సంఘం సభ్యులు ఖలీల్, జాఫర్, పీర్‌సాహెబ్, అబ్దుల్ గఫార్, షైనాజ్, ముక్తార్, సుభాని, అబ్దుల్ రెహమాన్, జబ్బార్, సిద్దిక్, షరీఫ్, ఖాసీం, షఫీ పాల్గొన్నారు.

ఉండ్రుగొండలో సుదర్శన హోమం

చివ్వెంల : ఉండ్రుగొండ లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో హోమం చేస్తున్న అర్చకులు

చివ్వెంల, ఫిబ్రవరి 24 : మండల పరిధిలోని ఉండ్రుగొండ గిరి దుర్గంలో వెలసిన లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శనివారం మాఘ పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి సుదర్శన నారసింహ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమాన్ చెరుకుపల్లి కిరణ్ కుమారాచార్యులు, ఆలయ అర్చకుడు శ్రీమాన్ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.